**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10-05-2017.**

# భూకబ్జా కేసులో ఏడుగురి నిందితులు అరెస్టు

ది.10.05.2017వ తేదిన ఖమ్మం జిల్లాకు చెందిన చింతాడ హరిబాబు అను వ్యక్తి భవానిపురం పోలీసు స్టేషన్‌కు వచ్చి భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపూడి గ్రామ పంఛాయితీ ఏరియాలోని ఉడాలేఅవుట్ లోని తన స్థలాన్ని కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా ఆక్రమించి తమదే అంటూ అడగడానికి వచ్చిన అతన్ని చంపుతానని బెదిరించి అక్రమముగా స్థలములోకి ప్రవేశించి స్థలాన్ని కాజేయాలని చూస్తున్నట్లు ఇచ్చిన పిర్యాదు మేరకు భవానిపురం పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

వివరాల్లోకి వెళ్ళితే.....భవానిపురం, గొల్లపూడి గ్రామ పంఛాయితి ఏరియాలో ఆర్.ఎస్.నెం.560 లో ఉడా లేఅవుట్ పొందిన ఎల్.పి.నెం.63/82/ఎ5, ధాఖలా లేఅవుట్ పొందిన ప్లాట్లలో ప్లాట్ నెం.71, 197 చ॥ గ॥ స్థలములో సుంకర పిచ్చియ్య గారి వద్ద ది.30.01.1988వ సంవత్సరములో చింతాడ హరిబాబు కొనుగోలు చేసి విజయవాడ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయములో సి.నెఏ.5921/1988గా రిజిష్టర్ చేయించినారు. అదే క్రమంలో సుంకర పిచ్చయ్య గారు తన స్థలం అయిన 900 చ॥ గ॥ స్థలమును వేరువేరు సమయాలలో వేరు వేరు వ్యక్తులకు అమ్మినారు. కొనుకున్న వ్యక్తులు ఆ స్థలమును ఎటువంటి మార్పులు చేయకుండా ఉంచినారు. వీరందరూ వేరు వేరు ప్రదేశాలలో ఉండటంతో ఆ స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించి వాటిల్లో మట్టిని వేసి ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేసి వాటిని అన్‌రిజిస్టర్ డాక్యుమెంట్స్ రూపంలో వాటిని వేరోక వ్యక్తికి అమ్మివేసినారు. తరువాత ఫిర్యాది అయిన హరిబాబు ది.07.05.2017న విజయవాడ వచ్చి తన స్థలాన్ని చూసుకొనగా అతని స్థలం ఆక్రమణకు గురిఅయ్యిందని తెలుసుకుని అక్కడ వారిని విచారించిగా ఆ స్థలాన్ని కొనుకున్న వ్యక్తి బోయల జయరామకృష్ణా రెడ్డి (64), మరియు ఆ స్థలాన్ని అన్‌రిజిస్టర్ స్థలంగా అమ్మిన జెట్టి శ్రీనివాసరావు (49), మిరియాల దుర్గారావు(46), మిరియాల రాహేలు (70), పిల్లి రూతు (40), జెట్టి కరుణ (38) ఎలిసెల సునితా (30) అనువార్లు అతని వద్దకు వచ్చి ఈ స్థలం మాది అనిచెప్పి అతనితో గొడవకు దిగి అతన్ని చంపుతామని బెధిరించారు. వెంటనే వారు వారి వద్ద ఉన్న నకిలి డాక్యుమెంట్లను చూపించి ఆ స్థలంలో ఉన్న అతన్ని బయటకు నెట్టివేసినారు.

వెంటనే సదరు వ్యక్తి తన ఊరుఅయిన ఖమ్మం వెళ్ళి తన వద్ద ఉన్న అసలు డాక్యుమెంట్లను తీసుకుని వచ్చిన ది.10.05.2017న భవానిపురం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసినారు మరియు మిగిలిన వారు కూడా వచ్చి ఫిర్యాదు ఇచ్చినారు. వచ్చిన ఫిర్యాదుపై కేసును నమోదు చేసి స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లను సంబంధిత శాఖలతో విచారణ జరిపిన పిమ్మట, ఆ స్థలాలు హరిబాబు మరియు ఇతరులవి అని తేలడంతో నిందితులు ఉద్దేశపూర్వకంగా వారిది కాని స్థలాన్ని అక్రమించి దొంగతనంగా అమ్మివేసిన ఆరుగురు వ్యక్తులను మరియు ఆ స్థలం వారిది కాదు అని తెలసికూడా కొన్న వ్యక్తి అయిన జయరామ కృష్ణారెడ్డిని అదుపులోనికి తీసుకుని అరెస్టు చేయడం జరిగింది.

---xx---